www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నిపుణ I పోటీపరీక్షల ప్రత్యేకం

గురువారం 26 అక్టోబర్ 2023

గ్రూప్స్ ప్రత్యేకం

నిపుణ

నమస్తే తెలంగాణ

Telangana Today

# గ్రామీణ జనాభా నల్లగొండలో అధికం.. మేడ్చల్‌లో అల్పం

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ మొత్తం జనాభా 3,50, 03,674
- తెలంగాణ గ్రామీణ జనాభా 2,13,95,009 (61.1%)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక గ్రామీణ జనాభా గల జిల్లా నల్లగొండ (12,50,113)
- అల్ప గ్రామీణ జనాభా గల జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి(2,09,828)
- 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక శాతం గ్రామీణ జనాభా గల జిల్లా ములుగు (96.1%)
- అల్పశాతం గ్రామీణ జనాభా గల జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి (8.5%)
- తెలంగాణలో గ్రామీణ జనాభా లేని జిల్లా హైదరాబాద్

### పట్టణ జనాభా (Urban population)

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో పట్టణ జనాభా 136,08,665 (38.9%)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక పట్టణ జనాభా గల జిల్లా హైదరాబాద్ 39,43, 323(28.9%)
- అల్ప పట్టణ జనాభాగల జిల్లా ములుగు (11,493)
- పట్టణీకరణ పరంగా దేశంలో తెలంగాణ 7వ స్థానంలో ఉంది.

### షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) జనాభా

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభా 54,08,800(15.5%)
- ఎస్సీ పురుష జనాభా 26,93,127
- ఎస్సీ మహిళా జనాభా 27,15,673
- 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో అధిక ఎస్సీ జనాభా గల జిల్లా రంగారెడ్డి (3,34,337)
- అల్ప ఎస్సీ జనాభా గల జిల్లా ములుగు (46,473)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక శాతం ఎస్సీ జనాభా గల జిల్లా మంచిర్యాల, అల్పశాతం ఎస్సీ జనాభా గల జిల్లా హైదరాబాద్
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో ఎస్సీ స్త్రీ, పురుష నిష్పత్తి 1008:1000
- అధిక ఎస్సీ స్త్రీ, పురుష నిష్పత్తి గల జిల్లా నిర్మల్ (1092)
- అల్ప ఎస్సీ స్త్రీ పురుష నిష్పత్తిగల జిల్లా జోగులాంబ గద్వాల (956)
- 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో ఎస్సీ అక్షరాస్యత 28.53 లక్షలు (58.90%)
- ఎస్సీ పురుష అక్షరాస్యులు 16.35 లక్షలు (68.04%)
- ఎస్సీ మహిళా అక్షరాస్యులు 12.18 లక్షలు (49.90%)



### షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జనాభా

- 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో మొత్తం షెడ్యూల్డ్ తెగల ఎస్టీ (జనాభా) 31,77,940(9.1%)
- ఎస్టీ పురుషుల జనాభా 16,07,656
- ఎస్టీ మహిళా జనాభా 15,70,284
- 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక ఎస్టీ జనాభా గల జిల్లా భద్రాద్రి కొత్తగూడెం (3,92,034)
- అల్ప ఎస్టీ జనాభాగల జిల్లా జోగులాంబ గద్వాల (9,736)
- 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో ఎస్టీ స్త్రీ, పురుష నిష్పత్తి 977:1000
- అధిక ఎస్టీ స్త్రీ, పురుష నిష్పత్తి గల జిల్లా ములుగు(1049)
- అల్ప ఎస్టీ స్త్రీ, పురుష నిష్పత్తి గల జిల్లా రంగారెడ్డి (912)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో ఎస్టీ అక్షరాస్యత 14.33 లక్షలు (49.51%)
- ఎస్టీ పురుష అక్షరాస్యత 8.52 లక్షలు (59.49%)
- ఎస్టీ స్త్రీల అక్షరాస్యత 5.61 లక్షలు (39.44%)

### వయస్సువారీగా జనాభా విభజన

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 0–4 సంవత్సరాలు గల మొత్తం జనాభా 26.87 లక్షలు
- పురుష జనాభా 13.9 లక్షలు
- మహిళల జనాభా 13.0 లక్షలు
- వీరిలో గ్రామీణ పురుషులు 8.4 లక్షలు, స్త్రీలు 7.9 లక్షలు ఉండగా, పట్టణ పురుషులు 5.5 లక్షలు, స్త్రీలు 5.1 లక్షలు ఉన్నారు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 0–6 సం.ల వయస్సు గల మొత్తం శిశు జనాభా 38,99,166 (11.14%)
- బాలుర జనాభా 20,17,935
- బాలికల జనాభా 18,81,231
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో శిశు జనాభా 0–6 సంవత్సరాల వయస్సు గల శిశు (పిల్లల) జనాభా అధికంగా గల జిల్లా హైదరాబాద్ (4,69,126)
- అల్పంగా గల జిల్లా ములుగు (29,144)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 0–6 సం.ల వయస్సుగల వారు అధిక శాతం గల జిల్లా జోగులాంబ గద్వాల, నారాయణ పేట (13.7%)
- అల్ప శాతం గల జిల్లా పెద్దపల్లి (8.4%)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో శిశు లింగ నిష్పత్తి 932 :1000
- అధిక శిశు లింగ నిష్పత్తి గల జిల్లా ములుగు (971)
- అల్ప శిశు లింగ నిష్పత్తి గల జిల్లా వనపర్తి (903)
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో బాలల అక్షరాస్యత 66.5 శాతం
- బాలుర అక్షరాస్యత 75.04 శాతం
- బాలికల అక్షరాస్యత 57.99 శాతం
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 15–59 సంవత్సరాలు గల మొత్తం జనాభా 2,21 లక్షలు
- పురుష జనాభా 110.7 లక్షలు
- మహిళల జనాభా 109.8 లక్షలు
- వీరిలో గ్రామీణ పురుషులు 65.76 లక్షలు, స్త్రీలు 65.92 లక్షలు ఉండగా, పట్టణ పురుషులు 44.98 లక్షలు, స్త్రీలు 43.89 లక్షలు ఉన్నారు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 60 సంవత్సరాలు పైబడిన వారి మొత్తం జనాభా 33 లక్షలు
- పురుష జనాభా 16 లక్షలు, మహిళల జనాభా 17.15 లక్షలు
- వీరిలో గ్రామీణ పురుషులు 10.9 లక్షలు, స్త్రీలు 12.3 లక్షలు ఉండగా
- పట్టణ పురుషులు 4.6 లక్షలు, స్త్రీలు 4.8 లక్షలు ఉన్నారు.

### తెలంగాణలో మతాల వారీగా జనాభా

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం జనాభా 3,50,03,674

## ఎకానమీ

| | |
|---|---|
| హిందువులు | 2,99,48,451(85.09%) |
| ముస్లింలు | 44,64,699 (12.69%) |
| క్రైస్తవులు | 4,47,124(1.27%) |
| బౌద్ధులు | 32,553 (0.092%) |
| సిక్కులు | 30,340 (0.086%) |
| జైనులు | 26,690 (0.076%) |
| ఇతర మతాలు, ఒప్పందాలు | 5,422 (0.02%) |
| మత రహితులు | 2,38,699 (0.68%) |

**హిందూ జనాభా:** 2001లో తెలంగాణలో హిందూ జనాభా (2,66,30,949) (85.94 శాతం) కాగా, 2011 నాటికి (2,99,48,451) 85.1 శాతానికి తగ్గింది. తెలంగాణలో హిందూ జనాభా పెరుగుదల రేటు తగ్గుతుంది.

- తెలంగాణలో హిందువులు అన్ని జిల్లాల్లో అధిక మెజారిటీని కలిగి ఉన్నారు.

**ముస్లిం జనాభా :** 2001లో తెలంగాణలో మొత్తం ముస్లిం జనాభా (38,53,213)

- 12.4 శాతం కాగా 2011 నాటికి (44,64,699) 12.7 శాతానికి పెరిగింది.
- అంటే దాదాపు 6.11 లక్షలు అదనంగా పెరిగింది.
- తెలంగాణలోని మొత్తం ముస్లిం జనాభాలో 17.13 లక్షల మంది హైదరాబాద్‌లోనే నివసిస్తున్నారు.
- అంటే రాష్ట్ర మొత్తం ముస్లిం జనాభాలో 43.5 శాతం హైదరాబాద్‌లో నివసిస్తున్నారు.

**క్రైస్తవులు:** 2001లో తెలంగాణలో మొత్తం క్రైస్తవ జనాభా (3,84,373) 1.24 శాతం కాగా 2011 నాటికి (4,47,124) 1.3 శాతానికి పెరిగింది. తెలంగాణలో క్రైస్తవ జనాభా పెరుగుదల రేటు పెరుగుతుంది.

- తెలంగాణలో క్రైస్తవులు ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కేంద్రీకృతమై ఉన్నారు.

**తెలంగాణలో కులాల వారీగా జనాభా**

- 2011 జన గణనలో ఎస్సీ, ఎస్టీలు కాకుండా కులాల వారీగా జనాభా గననను ప్రభుత్వం లెక్కించలేదు. కాబట్టి వివిధ అంచనాల ఆధారంగా ఓబీసీ శాతంగా సూచించడమైంది.
- ఓబీసీ – 48 శాతం
- దళితులు (ఎస్సీ) – 17 శాతం
- గిరిజనులు (ఎస్టీ) – 11 శాతం
- సాధారణ కులం – 23 శాతం

## ప్రాక్టీస్ బిట్స్

1. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం తెలంగాణ జనాభాలో గ్రామీణ జనాభా ఎంత శాతం?
ఎ) 38.9 శాతం బి) 40.8 శాతం
సి) 55.2 శాతం డి) 61.1 శాతం
2. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా లేని జిల్లా ఏది?
ఎ) మేడ్చల్ మల్కాజిగిరి బి) హైదరాబాద్
సి) రంగారెడ్డి డి) సంగారెడ్డి
3. పట్టణీకరణ పరంగా దేశంలో తెలంగాణ ఎన్నో స్థానంలో ఉంది?
ఎ) 4 బి) 5 సి) 6 డి) 7
4. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక దళితులు గల జిల్లా ఏది?
ఎ) హైదరాబాద్ బి) రంగారెడ్డి
సి) ములుగు డి) ఆదిలాబాద్
5. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో ఎస్సీల అక్షరాస్యత శాతం ఎంత?
ఎ) 38.5 శాతం బి) 45.6 శాతం
సి) 58.9 శాతం డి) 76.3 శాతం
6. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో ఎస్టీల లింగ నిష్పత్తి ఎంత?
ఎ) 950:1000 బి) 868:1000
సి) 977:1000 డి) 988:1000
7. 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో 0.6 సంవత్సరాల వయస్సు గల మొత్తం శిశు జనాభా శాతం ఎంత?
ఎ) 10.2 శాతం బి) 11.14 శాతం
సి) 16.2 శాతం డి) 18.8 శాతం
8. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో శిశు లింగ నిష్పత్తి ఎంత శాతం?
ఎ) 888:1000 బి) 923:1000
సి) 932:1000 డి) 988:1000
9. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 60 సం.ల పైబడిన వారి మొత్తం జనాభా ఎంత?
ఎ) 23 లక్షలు బి) 25 లక్షలు
సి) 30 లక్షలు డి) 33 లక్షలు
10. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం తెలంగాణ జనాభాలో ముస్లిం జనాభా ఎంత శాతం ఉన్నారు?
ఎ) 9.8 శాతం బి) 12.69 శాతం
సి) 16.2 శాతం డి) 18.3 శాతం
11. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం తెలంగాణ జనాభాలో క్రైస్తవులు ఎంత శాతం?
ఎ) 0.99 శాతం బి) 1.27 శాతం
సి) 2.8 శాతం డి) 5.3 శాతం
12. 2001 నుంచి 2011 నాటికి తెలంగాణలో హిందూ జనాభా వృద్ధి రేటు ఏ విధంగా ఉంది?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) దాదాపు స్థిరంగా ఉంది
డి) ఏదీకాదు
13. తెలంగాణలోని మొత్తం ముస్లిం జనాభాలో అధిక శాతం ముస్లింలు ఏ జిల్లాలో నివసిస్తున్నారు?
ఎ) హైదరాబాద్ బి) నిజామాబాద్
సి) భైంసా డి) మేడ్చల్ మల్కాజిగిరి
14. 2001–11 మధ్య కాలంలో తెలంగాణలో క్రైస్తవ జనాభా పెరుగుదల రేటు ఏ విధంగా ఉంది?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) దాదాపు స్థిరంగా ఉంది
డి) ఏదీకాదు
15. 2011 సెన్సస్ ప్రకారం మొత్తం తెలంగాణ జనాభాలో సిక్కుల జనాభా శాతం ఎంత?
ఎ) 0.086 శాతం బి) 1.02 శాతం
సి) 0.092 శాతం డి) 2.01 శాతం
16. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 15–59 సం.ల వయస్సుగల మొత్తం జనాభా ఎంత?
ఎ) 198 లక్షలు బి) 203 లక్షలు
సి) 218 లక్షలు డి) 221 లక్షలు
17. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 0–6 వయస్సు వారు అల్ప శాతం గల జిల్లా ఏది?
ఎ) జోగులాంబ గద్వాల
బి) నారాయణ పేట
సి) పెద్దపల్లి డి) నిర్మల్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–డి | 2–బి | 3–డి | 4–బి |
| 5–సి | 6–సి | 7–బి | 8–సి |
| 9–డి | 10–బి | 11–బి | 12–బి |
| 13–ఎ | 14–ఎ | 15–ఎ | 16–డి |
| 17–సి | | | |

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

